2015-16

# A DETAILED REPORT ON WOMEN EMPOWERMENT CELL FOR THE ACADEMIC YEAR 2015- 2016

The Women Empowerment Cell of SVCR Government Degree College, Palamaner has conducted the following activities for the academic year 2015- 2016.

1. An anti ragging meeting was held on 07-09-2015 to bring awareness on the evil effects of eve teasing and the punishments given for that. The DSP of Palamaner Division attended along with the Circle Inspector and Sub Inspector. The students attended the program and had a perception of it. The Principal Dr. Md.Azhar Baig, Presided over the meeting.

2. A Health awareness camp was conducted on 28-10-2015. Dr. Mallikarjuna Reddy, Medical officer , Smt.Kalyani, CHO and Mr. Lakshmipathi, Supervisor attended the program. They made the students to understand the causes and eradication of Dengue fever. The women students are given advice on cleanliness and Hygiene.

3. After receiving a rallying cry from the honorable Prime Minister the WEC also conducted an activity on Swatch-Bharath and Swatch College. The students especially the girl students participated with a lot of enthusiasm and cleaned the college.

4. The international women's day is conducted in the college on 08-03-2016. The famous industrialist and philanthropist Smt. B Rathna Reddy and the Municipal Chairperson Smt. Y .Sarada Kumar of the guests of honour on the day. The college felicitated them. The WEC conducted an essay writing and elocution competition on the eve of the day in both the languages of English and Telugu. The prizes were distributed not only to winners but to all the participants. Students Participated in Cultural activities and they shared their ideas with each other.

# Anti ragging meet on 07-09-2015






# HEALTH AWARNESS PROGRAMME ON 28-10-2015





అవగాహన సదస్సు 28-10-2015

దోమల నివారణపై అవగాహన పెంచుకోవాలి

ఈనాడు 28-10-15

దోమల పట్ల అప్రమత్తంగా ఉండండి

ఆంధ్రజ్యోతి 28-10-15

డెంగ్యూ వ్యాధిపై అవగాహన

ప్రతి శుక్రవారం డ్రై డే పాటించండి

దోమల నిర్మూలన- వ్యాధుల పట్ల అవగాహన సదస్సు

కొలమాసనపల్లె- వైద్యాధికారి - డా. మల్లికార్జున రెడ్డి

Health Supervisor — Lakshmipathy

## Swatch Bharath –Swatch college on 29-10-2015



# International Women's Day

08.03.2016

The International Women's Day is conducted in college on 08.03.2016. The famous industrialist and philonthropist smt. B. Rathna Reddy and the Moncipal Chairperson Smt. Y. Sanda kumar of the guests of honour on the day. The College felicitated them. The WEC conducted an essay writing and elocution competition on the eve of the day in both languages of English and Telugu. The prizes were distributed not only to winners but to all the participants. Students participated in cultural activities and they shared their ideas with each other.


Rathna Reddy. 8.3.2016. [illegible]

P. Kavitha 8-3-2016

Sreeyeri 8/3/16
WEC Co-ordinator

[illegible signatures]

Azeela







**News paper Clippings**

"INTERNATIONAL WOMEN'S DAY" 08.03.201

ప్రజాశక్తి 8-3-16

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

పలమనేరు మార్చి 8 (ఐ.ఎన్.ఎన్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఎస్.వి.సి.ఆర్ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ (డబ్ల్యూ.ఇ.సి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.డి. అజహర్‌బేగ్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.విజయశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ శారదాకుమార్, ప్రముఖ పారిశ్రామిక వేత్త రత్నారెడ్డి, డబ్ల్యూ.ఇ.సి. కో-ఆర్డినేటర్ ఎం.సంధ్యారాణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నా సాధికారతలో ఇంకా వెనుకబడి ఉన్నారని నిరక్షరాస్యత, బాల్యవివాహాలు, అత్యాచారాలు స్త్రీల వెనుకబాటు తనానికి కారణాలని స్త్రీలు విద్యలో రాణించి ధైర్యంగా సమస్యలను సాధించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మహిళల హక్కులను కాపాడుకుందాం

పలమనేరు రూరల్ : అంతర్జాతీయ మహిళా ... శారదాకుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపల్ అజహర్‌బేగ్ అధ... నిర్వహించారు. మహిళా దినోత్సవానికి ముఖ్య అతిథులుగా ... ఆమె మాట్లాడుతూ దేశ పురోగతిలో కంప్యూటర్ యుగాన్ని తల... అభివృద్ధి చెందుతున్నా మహిళల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి ... అన్న చందంగా మారిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ కార్యక్ర... సంధ్యారాణి, కోఆర్డినేటర్ విజయశేఖర్,శ్రీదేవి, విద్యార్థిని,విద్యా... పాల్గొన్నారు.

పలమనేరు రూరల్ : మహిళలందరూ హక్కుల కృషిచేయాలని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్

ఆంధ్రజ్యోతి 8-3-16



స్త్రీ శక్తి భవన్‌లో బోస్, డిగ్రీ కళాశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ శారదాకుమార్ మాట్లాడుతున్న దృశ్యం

పలమనేరు రూరల్: మహిళా సాధికారతే టీడీపీ లక్ష్యమని, పార్టీ ఆవిర్భావం నుంచి అన్ని రంగాల్లో మహిళల అభివృద్ధే ధ్యేయంగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్, ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహోరదీక్షతో కృషి చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆర్వీఎస్ బోస్ పేర్కొన్నారు. శ్రీ శక్తి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మహిళల అభివృద్ధికి ఎన్నో పథకాలను తీసుకొస్తున్నారన్నారు. సమావేశంలో ఎంపీపీ గీత, జడ్పీటీసీ శమంతకమణి వెంకటరత్నం, ఎంపీడీవో హర్మత్, టీడీపీ నాయకులు సుధీర్, బాలాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు. బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్‌లో జరిగిన కార్యక్రమంలో మహిళా సిబ్బందికి బహుమతులను సూపర్ బజార్ అధ్యక్షుడు ఆర్వీఎస్ బోస్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో మేనేజర్ ఐ.లోకనాథం, వి.కేశవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. ఎస్వీసీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సీవీ శారదకుమార్ మాట్లాడుతూ నిరక్షరాస్యత, బాల్య వివాహాలు స్త్రీల వెనుకబాటు తనానికి కారణాలన్నారు. కళాశాల వ్యవస్థాపకుడు రత్నారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ అజహర్‌బేగ్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.విజయశేఖరం, డబ్ల్యూఈసీ కో ఆర్డినేటర్ ఎం.సంధ్యారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రత్నాబయోటెక్ చైర్మన్ రత్నారెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయిని పద్మావతి, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమచంద్రారెడ్డి, జేవీవీ నాయకుడు యుగంధర్, ఎంఈవోలు సాయిలీల, శాంతకుమారి, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ శారద, ప్రధానోపాధ్యాయినులు సుజాత, నసీమ్‌తాజ్, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం మండలంలోని మదర్‌థెరిసా గ్లోబల్ బీఈడీ కళాశాలలో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అకడమిక్ సలహాదారు డాక్టర్ రాజేంద్రరెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో, ఆత్మస్థైర్యంతో కృషి చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి వైపు దూసుకెళ్ళడానికి మహిళల చొరవ చూపాలన్నారు. కళాశాలల చైర్మన్లు రవీంద్రబాబు, మాధవి, కరస్పాండెంట్ సురేంద్రబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. పత్తికొండ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వార్త

## వాడవాడలా మహిళా దినోత్సవం

వార్త 8-3-2016




డిగ్రీ కళాశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్

పలమనేరు, మార్చి 8, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవం మంగళవారం పలమనేరులో వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శారదాకుమార్ మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా సాధికారతలో ఇంకా వెనుకబడి ఉన్నారని తెలిపారు. అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి వైపు దూసుకు వెళ్ళాలని సూచించారు. ప్రిన్సిపాల్ అజహర్‌బేగ్ వైస్ ప్రిన్సిపాల్ విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం 09.03.2016

IWD

సాక్షి - 9-3-2016

# మహిళాభ్యున్నతితోనే దేశాభివృద్ధి

సాక్షి




మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ శారదాకుమార్

- మున్సిపల్ చైర్‌పర్సన్ శారదా కుమార్
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- పలుచోట్ల కార్యక్రమాలు

పలమనేరు :

మహిళా అభ్యున్నతితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పలమనేరు మున్సిపల్ చైర్‌పర్సన్ శారదాకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా, ఇంకా సాధికారతలో వెనుకబడి ఉన్నారన్నారు. ముఖ్యంగా నిరక్షరాస్యత బాల్య వివాహాలు, మహిళలపై అకృత్యాలు, స్త్రీల వెనుకబాటుతనానికి కారణంగా మారిందన్నారు. కార్యక్రమంలో మహిళా పారిశ్రామికవేత్త రత్నారెడ్డి, డ్వాక్రా కోఆర్డినేటర్ సంధ్యారాణి, ప్రిన్సిపల్ అజహర్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవో హర్షత్ మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో పురుషుల కంటే మహిళలు తక్కువనే భావనను పక్కన పెట్టి ముందుకు సాగితే మహిళలు సాధించలేనిది ఏదీ లేదన్నారు. అనం

ఈనాడు

# అన్నింటా మహిళలు అగ్రస్థానం

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రపంచంలో ప్రస్తుతం మహిళ తన స్థానాన్ని అగ్రస్థానంలో నిలుపు కోడానికి ఎంతో కృషి చేస్తోందని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ శారద అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో తమ ఉనికిని చాటుతున్నారన్నారు. కుటుంబ నిర్వహణలో దిట్టగా నిలిచిన మహిళ సమాజంలోని ఇతర రంగాల్లో అదే రీతిగా తన ప్రతిభను కనబరుస్తోందన్నారు. నేడు విద్యాధికురాలైన మహిళ సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి తనదైన రీతిలో స్పందిస్తోందన్నారు. న్యాయవ్యవస్థతో పాటు విద్యారంగంలో ఆమెదే పైచేయిగా ఉందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా పారిశ్రామికవేత్త రత్నారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ అజహర్‌బేగ్ పాల్గొన్నారు.

మహిళా రచయితలకు ఘనంగా సన్మానం




సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శారద

ఈనాడు 9-3-2016

2015-16

09.03.2016

# మహిళాభ్యున్నతితోనే దేశాభివృద్ధి




మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ శారదాకుమార్

- మున్సిపల్ చైర్‌పర్సన్ శారదా కుమార్
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- పలుచోట్ల కార్యక్రమాలు

పలమనేరు :

మహిళా అభ్యున్నతితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పలమనేరు మున్సిపల్ చైర్‌పర్సన్ శారదాకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా, ఇంకా సాధికారతలో వెనుకబడి ఉన్నారన్నారు. ముఖ్యంగా నిరక్షరాస్యత బాల్య వివాహాలు, మహిళలపై అకృత్యాలు, స్త్రీల వెనుకబాటుతనానికి కారణ ంగా మారిందన్నారు. కార్యక్రమంలో మహిళా పారిశ్రామికవేత్త రత్నా రెడ్డి, డ బ్ల్యూఈసీ కోఆర్డినేటర్ సంధ్యా రాణి, ప్రిన్సిపల్ అజహర్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి : 09-03-2016.




స్త్రీ శక్తి భవన్‌లో బోస్, డిగ్రీ కళాశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ శారదాకుమార్ మాట్లాడుతున్న దృశ్యం

**పలమనేరు రూరల్:** మహిళా సాధికారతే టీడీపీ లక్ష్యమని, పార్టీ ఆవిర్భావం నుంచి అన్ని రంగాల్లో మహిళల అభివృద్ధే ధ్యేయంగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్, ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహోరదీక్షతో కృషి చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆర్వీఎస్ బోస్ పేర్కొన్నారు. స్త్రీ శక్తి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మహిళల అభివృద్ధికి ఎన్నో పథకాలను తీసుకొస్తున్నారన్నారు. సమావేశంలో ఎంపీపీ గీత, జడ్పీటీసీ శమంతకమణివెంకటరత్నం, ఎంపీడీవో హర్మత్, టీడీపీ నాయకులు సుధీర్, బాలాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు. బాలాజీ కో ఆపరేటీవ్ సూపర్ బజార్‌లో జరిగిన కార్యక్రమంలో మహిళా సిబ్బందికి బహుమతులను సూపర్ బజార్ అధ్యక్షుడు ఆర్వీఎస్ బోస్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో మేనేజర్ ఐ.లోకనాథం, వి.కేశవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. ఎస్వీసీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సివి శారదకుమార్ మాట్లాడుతూ నిరక్షరాస్యత, బాల్య వివాహాలు స్త్రీల వెనుకబాటు తనానికి కారణాలన్నారు. కళాశాల వ్యవస్థాపకుడు రత్నారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ అజహర్‌బేగ్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.విజయశేఖరం, డబ్ల్యూఈసీ కో ఆర్డినేటర్ ఎం.సంధ్యారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రత్నాబయోటెక్ చైర్మన్ రత్నారెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయిణి పద్మావతి, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమచంద్రారెడ్డి, జేవీవీ నాయకుడు యుగంధర్, ఎంఈవోలు సాయిలీల, శాంతకుమారి, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ శారద, ప్రధానోపాధ్యాయిణులు సుజాత, నసీమ్‌తాజ్, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

**గంగవరం** మండలంలోని మదర్‌థెరిసా గ్లోబల్ బీఈడీ కళాశాలలో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అకడమిక్ సలహాదారు డాక్టర్ రాజేంద్రరెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో, ఆత్మస్థైర్యంతో కృషి చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి వైపు దూసుకెళ్ళడానికి మహిళల చొరవ చూపాలన్నారు. కళాశాలల చైర్మన్లు రవీంద్రబాబు, మాధవి, కరస్పాండెంట్ సురేంద్రబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. పత్తికొండ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆంధ్రప్రభ 09.03.2016.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

**పలమనేరు మార్చి 8 (కె.ఎన్.ఎన్):** అంతర్జాతీయ -మహిళా దినోత్సవం సంధర్భంగా మంగళవారం స్థానిక ఎస్.వి.సి.ఆర్ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ (డబ్ల్యూ.ఇ.సి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.డి. అజహర్‌బేగ్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.విజయశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ శారదాకుమార్, ప్రముఖ పారిశ్రామిక వేత్త రత్నారెడ్డి, డబ్ల్యూ.ఇ.సి. కో-ఆర్డినేటర్ ఎం.సంధ్యారాణిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నా సాధికారతలో ఇంకా వెనుకబడి ఉన్నారని నిరక్షరాస్యత, బాల్యవివాహాలు, అత్యాచారాలు స్త్రీల వెనుకబాటు తనానికి కారణాలని స్త్రీలు విద్యలో రానించి ధైర్యంగా సమస్యలను సాధించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

వార్త : 09.03.2016

**వార్త**

# వాడవాడలా మహిళా దినోత్సవం




డిగ్రీ కళాశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్

పలమనేరు, మార్చి 8, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవం మంగళవారం పలమనేరులో వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శారదాకుమార్ మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా సాధికారతలో ఇంకా వెనుకబడి ఉన్నారని తెలిపారు. అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి వైపు దూసుకు వెళ్ళాలని